విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 30,ఏప్రిల్ 2023

మోదీని గద్దె దింపుదాం....దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద, ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలు ముందుకు రావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు పిలుపునిచ్చారు. పట్టణంలోని బస్టాండ్ సమీపంలో బహిరంగ సభ ఆళ్లగడ్డ సిపిఐ కార్యదర్శి భాస్కర్ అధ్యక్షతన జరిగింది. బహిరంగ సభ ప్రారంభం కన్నా ముందు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య బృందం విప్లవ పాటలు పాడడం జరిగింది. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రశ్నించే ప్రతి ఒక్కరిని నిరంకుశంగా కేసులు వేస్తూ, దాడికి పాల్పడుతూ అణచివేస్తున్నారన్నారు. ధరలు కొండ నెక్కిన, నిరుద్యోగుల బతుకులు అందాకారంలోకి జారిపోతున్న, రైతుల ఆత్మహత్య చేసుకుంటున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. కార్మికుల హక్కుల్ని కాలరాస్తున్నదన్నారు. సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజలకు అండగా ఉండటం పోయి వారి మీదే మోయలేని భారాలు వేస్తున్నదని విమర్శించారు. సిపిఐ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలు నిరసిస్తూ సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని గ్రామాల్లో గత కొన్ని రోజులుగా ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించి ప్రజలను చైతన్యం చేసి ఈ రోజు ఆళ్లగడ్డ పాత బస్టాండ్ ఆవరణంలో బహిరంగ సభ నిర్వహించడం జరిగిందన్నారు. కావున ప్రజానీకం ఆలోచన చేసి బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద,ప్రజా వ్యతిరేఖ బిజెపి ప్రభుత్వాన్ని గద్దె డించడానికి ముందుకు రావాలని వారు పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఆళ్లగడ్డ నియోజకవర్గం రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నరసింహులు, ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ ఆదాయానికి గండి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: మండలంలోని ఇంజేడు గ్రామంలో శనివారం జరిగిన వేలం పాటల్లో దేవాదాయ శాఖ

అధికారులు, కొందరు రాజకీయ నాయకులు రైతులతో కలిసి కుమ్మక్కై దేవుని ఆదాయానికి గండి కొట్టారు. వివరాల్లోకి వెళితే గ్రామంలో వెలిసిన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, విఘ్నేశ్వర స్వామి, భోగేశ్వర స్వామి, అగస్త్రీశ్వర స్వామి ఆలయాలకు సంబంధించి 51.83 ఎకరాలు భూమి ఉంది. ఈ భూములకు సంబంధించి స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాజకీయ నాయకులు, రైతుల సమక్షంలో వేలంపాట నిర్వహించారు. పై భూములను రైతులకు రూ.2.65 లక్షలకు వేలంపాట ద్వారా కట్టబెట్టారు. అయితే ఈ భూములకు సంబంధించి గత ఏడాది వేలంపాట ద్వారా పొందిన కొందరు రైతులు ఇతరులకు ఒక ఎకరా మిరప పంట సాగు కోసం రూ.30 వేల నుండి రూ.40 వేల వరకు కౌలుకు ఇచ్చి లక్షలాది రూపాయలను ఆదాయం గడించారు. మిరప పంటకు మార్కెట్లో ధర అధికంగా ఉండడంతో ఈ ఏడాది ముందస్తుగా అవే భూములను ఒక ఎకరా రూ.50 వేల నుండి రూ.60 వేల వరకు ఇచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. ఇదే రైతులకు దేవాదాయ శాఖ ఈవో చంద్రుడు సహకరించినట్లు విశ్వసనీయంగా తెలుస్తూ ఉంది. ఏది నిజమో ఏది అబద్ధమో ఆ దేవుడికి తెలియాలి.

వైఎస్సార్ బీమా అందజేత

విశాలాంధ్ర -మిడుతూరు : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైయస్సార్ బీమా పథకం ఒక వరమని పీరు సాహెబ్ పేట గ్రామ సర్పంచ్ పాపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. పీరుసాహెబ్ పేట గ్రామానికి చెందిన కదుమురు చిన్న కన్నయ్య అనే వ్యక్తి 28వ తేదీ మంగళవారం మృతిచెందాడు.మండల పరిషత్ అభివృధి అధికారి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి దహన ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయం క్రింద శనివారం మృతిచెందిన వ్యక్తి భార్య నామిని అయిన కదుమురు కృష్ణ వేణికి రూ.10,000 వేల రూపాయలు సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి ఎం వినోద్ ,సంక్షేమ సహాయకులు హజరత్ మౌలాలి ,వాలంటీర్ వరలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేశారు.మిగతా నగదు త్వరలో వారి అకౌంట్లో జమ చేయబడుతుందని తెలిపారు.

రాష్ట్ర స్థాయిలో శ్రీసుధ జయకేతనం

విశాలాంధ్ర - డోన్ రూరల్: రాష్ట్ర స్థాయిలో శ్రీసుధా జూనియర్ కళాశాల

విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో విజయఢంకా మోగించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం వారు మాట్లాడుతు కళాశాలలో అధ్యాపకుల సూచనలు, సలహాలు విద్యార్థులు పాటించడం వల్ల రాష్ట్ర స్థాయిలో ఉత్తమమైన ఫలితాలు వచ్చాయని తెలిపారు. ఎంపీసీ విభాగంలో గౌతమ్ రెడ్డి 470 మార్కులకు గాను 466 వంశిక, రంగనాథ రెడ్డి 462, జ్ఞాన దీప్ 461, సాయి నితిన్ 461, టాపర్ గా నిలిచారని ప్రిన్సిపాల్ తెలిపారు. అదేవిధంగా బైపీసీలో 440 మార్కులకు గాను నఫియా 430, భావన కృతి 429, జయసూర్య 424 మార్కులు సాధించారని యాజమాన్యం వారు తెలిపారు.

ఆలయ భూముల వేలంపాట

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చింతలచెరువు సమీపంలోని భైరవస్వామి,ఆంజనేయస్వామి,ఈశ్వర స్వామి ఆలయ భూముల వేలం పాటలు వచ్చే నెల 4వ తేదీన నిర్వహిస్తున్నట్లు గ్రూపుదేవస్థానముల ఈఓ జయచంద్రారెడ్డి తెలియజేశారు.ఆలయాల పరిధిలోని దాదాపు 24ఎకరాల భూమికి కౌలుకై వేలం పాటలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

జాతీయ స్థాయిలో మెరిసిన విద్యార్థులు

విశాలాంధ్ర - నంద్యాల : ఈ రోజు విడుదలైన జేయియి మెయిన్స్ రెండవ

దశ ఫలితాలలో ఎస్డిఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాల విద్యార్థులు డి. యశ్విత రెడ్డి ఆలిండియా 93వ ర్యాంకు, డి.వసంత కుమార్ ఆలిండియా 977 వ ర్యాంకు, జి.లక్ష్మీ ప్రియ ఆలిండియా 3507 వ ర్యాంకులతో పాటుగా పదిమంది విద్యార్థులు పదివేల లోపు ర్యాంకులు సాధించి నంద్యాల జిల్లాలోనే అత్యున్నత ర్యాంకులు సాధించినట్లుగా కళాశాల చైర్మన్ ఎస్. కొండారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో అభినందించి జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

వృద్ధురాలికి పరామర్శ

విశాలాంధ్ర - బనగానపల్లి : బనగానపల్లె పట్టణంలోని కరెంట్ ఆఫీస్ నందు యన్.సి.సుబ్బారెడ్డి మాతృమూర్తి గత పది రోజుల కిందట కింద పడి కాలు కి గాయం అవటం తో హాస్పిటల్లో చికిత్స తీసుకోని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా ఈ విషయం తెలుసుకున్న పట్టణ మాజీ సర్పంచ్ బి.సి. రాజా రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

విడతల వారిగా ఆసరా డబ్బులు

విశాలాంధ్ర - శిరివెళ్ళ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆసరా పథకం కింద అక్కా చెల్లెమ్మల బ్యాంకు ఖాతాలలో విడతల వారీగా డబ్బులు జమ అవుతాయని ఏరియా కోఆర్డినేటర్ దానం గారు పేర్కొన్నారు. ఆసరా డబ్బులు అకౌంట్ల లో పడలేదని జాప్యం జరుగుతున్నదని బ్యాంకుల వద్దకు పదే పదె వెళ్లి నిరుత్సాహం తో తిరిగి వెళుతున్న మహిళల ఆవేదన పై ఆయన శనివారం స్పందించారు. ఈ సందర్భంగా శిరివెళ్ల మండలంలో ఇప్పటివరకు 270 కి పైగా పొదుపు గ్రూపులకు వైయస్సార్ ఆసరా పథకం కింద మహిళల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయన్నారు. మిగిలిన పొదుపు మహిళా సంఘాలకు సైతం త్వరలో జమ అవుతాయన్నారు. శిరివెళ్ల లో వైయస్సార్ ఆసరా సమావేశం రెండు మార్లు వాయిదా పడడం కూడా ఈ జాప్యానికి ఒక కారణమని తెలియజేశారు. ప్రతి మహిళ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయన్నారు. అలాగే వైకెపిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం పై కూడా విచారణ జరిపి శాఖపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని ఏరియా కో ఆర్డినేటర్ దానం సూచించారు.

గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని 12వ వార్డు ప్రారంభమైన

కార్యక్రమంలో అశేష జన వాహిని మధ్యలో అందరితో మమేకమై కొనసాగుతున్న గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమం లో ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి పాల్గొని ప్రతి కుటుంబం దగ్గరికి వెళ్లి మన ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పథకాల గురించి తెలియజేశారు. శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డా.ఆసియా మూరఫ్,ప్రెసిడెంట్ ఎన్ ఎస్ సయ్యద్ మీర్, మండల పార్టీ ప్రెసిడెంట్ రాజమోహన్ రెడ్డి, జడ్పీటిసి సభ్యులు శివశంకర్ రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ రషీద్,12 వార్డు కౌన్సిలర్ ఆఫ్రజహ, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల టౌన్ ప్రజా ప్రతినిధులు, వార్డు నాయకులు, వార్డు ఇన్చార్జిలు, సచివాల కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

వాడి వేడిగా కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర - నంద్యాల : మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడి వేడిగా సాగింది. అధికార, ప్రతిపక్ష సభ్యులు పరస్పరం మాటల యుద్ధం కొనసాగించడంతో సభ గందరగోళంగా మారింది. నంద్యాల మునిసిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం శనివారం చైర్మన్ మాబునిసా అధ్యక్షతన జరిగింది. సమస్యల పరిష్కారంలో పురపాలక

సంఘం అధికారులు అనుసరిస్తున్న తీరుపై అధికార పార్టీ సభ్యులు సైతం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఛైర్ పర్సన్ మాబున్నిసా, కమిషనర్ రవిచంద్రారెడ్డి చెప్పినా కూడ సమస్యలు పరిష్కారం కావడం లేదని పలువురు కౌన్సిలర్లు ఆరోపించారు. 25 వార్డు అధికార పార్టీ కౌన్సిలర్ కృషమోహన్ మాట్లాడుతూ నా వార్డ్ అభివృద్ధి చేయకపోతే రాజీనామా చేస్తానని, వార్డు అభివృద్ధి కావాలంటే ఎవరి కాళ్ళు పట్టుకోవాలో చెప్పాలని కౌన్సిల్ లో ఆవేదన వ్యక్తం చేశారు. 20 నెలలు గడుస్తున్నా ఒక్క అభివృద్ధి జరగలేదని, 3 కోట్లు పనులకు ఆమోదం తెలిపినా ఒక్క పని జరగలేదని అసహనం వ్యక్తం చేశారు. చేసిన పనులకు కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకపోవడంతోనే పనులు జరగడం లేదని కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే చెప్పినా నా వార్డులో ఒక్క పని కూడా జరగలేదని, అధికారులు చెప్పిన విధంగానే కాంట్రాక్టర్లు పనులు చేస్తున్నట్లు

కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. పట్టణంలో కుక్కల నిర్మూలనకు 16 లక్షల యాభై వేల రూపాయలను కుక్కల ఆపరేషన్ కు అమోదించడం జరిగింది. కౌన్సిల్ సమావేశంలో మొత్తం 15 అజెండా అంశాలను ఆమోదించారు. టిడిపి ఫ్లోర్ లీడర్ మాబువలి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఎవరి చరిత్ర ఎలాంటిదో నంద్యాల పట్టణ ప్రజలకందరికీ తెలుసని, ఏ పార్టీ అధికారంలో వస్తే ఆ పార్టీలో జంప్ అయ్యేదేవరో అందరికీ తెలుసని అనడంతో, వైస్ చైర్మన్ పాంషావలికి, మాబువలికిమధ్య వాదులాట సాగింది. కౌన్సిలర్ శోభారాణి మాట్లాడుతూ కోటి యాభై లక్షలతో కొత్త మోటార్లను బిగించి నంద్యాల నీటి సమస్య లేకుండా చేసిన ఎమ్మెల్యే శిల్పాకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ రవిచంద్ర రెడ్డి సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చి సందేహాలను తీర్చారు. అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాస్, ఎంఇ రమణ మూర్తి, టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి, ఆర్ఓ వరప్రసాద్, డీఈలు జయభరత్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మధు కుమార్ తదితరుల అధికారులు, కౌన్సిలర్ల, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయానికి తాళం

విశాలాంధ్ర - మిడుతూరు : గత నాలుగు రోజులుగా దళితులకు ఇచ్చిన పట్టాలకు భూములు చూపాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు దీక్షలు చేపట్టినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో శనివారం కార్యాలయానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శివ నాగరాణి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పకీరు సాహెబ్ మాట్లాడుతూ,మండల కేంద్రంలో 45 దళిత ,బిసి కుటుంబాలకు చెందిన భూ పంపిణీలో భాగంగా పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగిందని ఈ పట్టా పాస్ పుస్తకాలు ద్వారా సొసైటీలో రుణాలు, సబ్సిడీ విత్తనాలు,బ్యాంకు లోను తీసుకున్నట్లు తెలిపారు. తహశీల్దార్,జాయింట్ కలెక్టర్ తో చర్చలు జరిపి హామీ ఇస్తానన్నారు ,హామీ ఇచ్చేంతవరకుఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు. ఎస్సై మారుతి

శంకర్ ,డిప్యూటీ తహశీల్దార్ రమణమ్మ కలిసి ఆర్డిఓకి, మరియు తహసీల్దార్ కి ఫోన్ ద్వారా మాట్లాడి సోమవారం కార్యాలయంలో చర్చించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఓబులేసు, సంపంగి వెంకటేశ్వర్లు, దళితులు శుజ్ఞానం తిరుపతయ్య ,జయరాముడు, ఏసన్న,చంద్ర,ఆదిలక్ష్మి ,వెంకటమ్మ ,దేవమ్మ మద్దమ్మ, ప్రకాష్ పాల్గొన్నారు.

హక్కులు కాలరాయడమే చంద్రబాబు నైజం

విశాలాంధ్ర - నందికొట్కూరు : టిడిపి నాయకులు నారా చంద్రబాబు నాయుడు బిజెపి ప్రభుత్వాన్ని ఏకీభవిస్తూ నరేంద్ర మోడీ పాలన బాగుందని దేశం అభివృద్ధి బాటలో నడుస్తుందని గత వారంలో జాతీయ మీడియా ద్వారా మాట్లాడడం జరిగిందని దీంతో బిజెపితో రాష్ట్రంలో పొత్తు కరాలైనట్లు తెలుస్తుందని రాష్ట్రంలో ఉన్న ముస్లిం మైనార్టీల హక్కులను టిడిపి కాల రాసేందుకు పూనుకుందని వైఎస్ఆర్సిపి ముస్లిం మైనార్టీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి అబూబకర్ మండిపడ్డారు. శనివారం పట్టణంలోని స్థానిక జైకిసాన్ పార్క్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ముఖ్య నేత కేంద్ర హోంశాఖ అమిత్ షా తెలంగాణ బిజెపి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వస్తే ముస్లింలకు అమలవుతున్న రిజర్వేషన్లు రద్దు చేస్తామన్నడం ప్రజాస్వామ్య దేశంలో సరైనది కాదని

తీవ్రంగా తప్పు పట్టారు. ఇది ఇలా ఉంటే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముస్లిం ప్రజల రిజర్వేషన్ రద్దు చేస్తామన్న బీజేపీ పాలన పై ప్రశంసలు కురిపియ్యడంపై వారు మండిపడ్డారు. దేశంలో బిజెపి పార్టీ నాయకులు ముస్లింల రిజర్వేషన్ రద్దు చేస్తామన్న ప్రకటన విరమించుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు జబ్బర్, కౌన్సిలర్లు హమీద్మియ, చాంద్ బాషా, రావు ఫ్, మహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణం లోని విశ్వరూప కాలనీ కాళికామాత ఆలయంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అలయ కమిటీ చైర్మన్, ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్ర చారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్య బృందం, సిబ్బంది పాల్గొని రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను కూడా అందజేశారు. బిపి మరియు షుగర్ పరీక్షలు నిర్వహించారు.. ఈ శిబిరం ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగింది. పెద్ద సంఖ్యలో రోగులు పాల్గొన్నారు. టీబీ విభాగం సూపర్వైజర్ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టీబీ వ్యాధి లక్షణాలు కనపడితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదిస్తే సకాలంలో చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో

డాక్టర్ వర్షిని, ల్యాబ్ టెక్నీషియన్లు శ్రీనివాసులు, శివకుమార్, చైతన్య ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మేనేజర్ వర్దన చారి, కాళికమాత ఆలయ కమిటీ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశం బహిష్కరణ

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు అనేక సమావేశాలలో మున్సిపల్ అధికారులకు విన్నవించినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ను కౌన్సిలర్లు బహిష్కరించడం జరిగింది. ముందుగా సమావేశం చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు వారి వారి వార్డుల్లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది.ఎన్ని సమావేశాలలో చెప్పినప్పటికీ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. త్వరలో స్పెషల్ టీం ను నందికొట్కూరు కు రప్పించి ఆ సమస్యను పరిష్కారం చేస్తామని

కమిషనర్ కిషోర్ తెలియజేశారు. ఏది ఏమైనాప్పటికీ మున్సిపల్ అధికారుల పనితీరు సరిగ్గా లేనందున కౌన్సిలర్ల సమస్యలు పట్టించుకోవడంలేదని చైర్మన్, కౌన్సిలర్లతోపాటు కౌన్సిల్ సమావేశమును బైకాట్ చేయడం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు మొల్ల రబ్బాని, ప్రశాంతి, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు ధర్మారెడ్డి, చిన్నరాజు, లాలూ ప్రసాద్, రావు ఫ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

విశాలాంధ్ర - చాగలమర్రి:గ్రామాల్లో జగనన్న కాలనీల్లో గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని జగనన్న లే అవుట్లలో ఇళ్ల నిర్మాణాలను శనివారం ఏఈ షఫీవుల్లాతో కలసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 2020 గృహాలు మంజూరవ్వగా అందులో 400 గృహాలు పూర్తయ్యాయన్నారు. 600ల గృహాలు, బేస్మెంట్ సేజిలో, 120 స్లాబ్ వేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. 30స్లాబులు పూర్తై ఉన్నాయన్నారు. మిగిలిన గృహాలు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణశాఖ అధికారులను ఆదేశించారు.

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడివో సుబ్బారెడ్డి, గృహ నిర్మాణ శాఖ ఏఈ నరసింహారావు లు అన్నారు. హౌసింగ్ డే పురస్కరించుకొని శనివారం బత్తలూరు ఎస్సీ కాలనీ లేఅవుట్, నల్లగట్ల బీసీ కాలనీ లేఅవుట్ లను మండల స్థాయి అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను త్వరగా గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ కమాల్ సాహెబ్, ఎపీయం, ఉపాధి ఏపివో గణేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ హరి, పంచాయతీ కార్యదర్శులు కిషోర్, గంగాధర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల పంట పరిశీలన

విశాలాంధ్ర - అవుకు : అవుకు మండలంలోని ఓబుళాపురం మరియు

అవుకు గ్రామ పరిధిలో సాగు చేసిన వరి పొలాలను నంద్యాల ప్రాంతీయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు బృందం శనివారం పరిశీలించారు. నకిలీ విత్తనాలతో పంట ఎదుగుదల రాలేదు అని రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రధాన శాస్త్రవేత్త ప్రభాకర్,రమా దేవి, చైతన్య మరియు కోయిలకుంట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ మోహన్ రెడ్డి, వైసీపీ యువ నాయకుడు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, పట్టణ ఉప సర్పంచ్ చర్ల రఘునాథ్ రెడ్డి లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఇ. ప్రసాద రావు గారు, కొవెలకుంట్ల మండల వ్యవసాయ అధికారి అధికారి నిరంజన్, రైతులు పాల్గొన్నారు.

ఏపీజీఎస్ జిల్లా అధ్యక్షుడుకి పరామర్శ

విశాలాంధ్ర - బనగానపల్లి : నంద్యాల జిల్లా గిరిజన సమాఖ్య అధ్యక్షుడు

కాలింగిరి రాముడు కారు ప్రమాదానికి గురై బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతుండగా విషయం తెలిసిన బనగానపల్లె సిపిఐ నాయకులు వెళ్లి రాముని పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బనగానపల్లె సిపిఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, జిల్లా ఏ ఐ టి యు సి జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీడి శివ బాలకృష్ణ, రైతు సంఘం నాయకులు ఇమామ్ వలి, సిపిఐ మండల నాయకులు శివ నాగయ్య, ఖాదర్ బాషా,ఎరుకలు ఉసేని,మాబు పైలట్ , ఏఐటియుసి అధ్యక్షులు కుల్లాయి స్వామి హాజరయ్యారు.

పైప్ లైన్ పనుల పరిశీలన

విశాలాంధ్ర - పగిద్యాల : మండల పరిధిలోని నెహ్రూ నగర్ గ్రామంలోని

ఎస్సీ , బీసీ కాలనీలో జరుగుతున్న పైపులైన్ పనులను శనివారం ఈ ఓ ఆర్ డి పుల్లయ్య పరిశీలించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో ఆయా కాలనీలలో తాగునీటి వసతి కల్పించేందుకు పైపులైను నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. హౌసింగ్ లేఅవుట్ పరిశీలించి ఇంటి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఆయన లబ్ధిదారులను కోరారు. ఆయన వెంట హౌసింగ్ ఇంజనీర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిరిగిరి అశ్రిత

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణము ఏబీ ఎం పాలెం చెందిన సిరిగిరి అశ్రీత అనే విద్యార్థి ఇంటర్ సెకండియర్ ఫలితాలలో బైపిసి గ్రూపులో 978 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచిందని శనివారం తల్లిదండ్రులు తెలియజేశారు. పట్టణంలోనే నంది జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించిన సిరిగిరి అశ్రిత పట్టణంలోని ఎబియం పాలెం కు చెందిన సిరిగిరి జయన్న, ప్రభావతి దంపతుల కుమార్తె ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరిక్ష ఫలితాలలో బైపిసి గ్రూపులో 1000 మార్కులను 978 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో పలువురు ప్రశంసించారు. అశ్రితకు ఉపాధ్యాయులు,కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలో ప్రజా పంపిణీ రేషన్ సరుకుల



పంపిణీ లో భాగంగా మే నెల నుండి నిత్యావసర వస్తువులతో పాటు, చిరుధాన్యాలను కూడా పంపిణీ చేస్తున్నట్లు వీటిని రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆళ్లగడ్డ సివిల్ సప్లైస్ డిప్యూటీ తాహసిల్దార్ సోమశేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతి కార్డుదారుడికి ఒక కేజీ జొన్నలను కూడా కిలో బియ్యం బదులుగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నీటి ఎద్దడిని నివారించండి

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : నగర పంచాయతీలోని అన్ని



కాలనీలలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడం జరుగుతుందని నగర పంచాయతీ చైర్మన్ రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు తెలిపారు.నగర పంచాయతీ కార్యాలయం నందు చైర్మన్ రెడ్డి అధ్యక్షతన నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిషనర్ రమేష్ బాబు పట్టణంలోని కాలనీలలో ఉన్నటువంటి సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ఇబ్బందుల విషయం, , వాటి పరిష్కారం కై రూపొందించిన అజెండాల వివరాలను సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో ఏ ఈ సురేష్,మెప్మా సి.ఓ శ్రీదేవి, వైస్ చైర్మన్లు నాగ వెంకటేశ్వర్లు, పర్వీన్, కౌన్సిలర్లు హుస్సేన్ బి.మహేశ్వరమ్మ ముబీనా శకుంతల చింతల నాగిరెడ్డి, కోట్ల మధు, రాంగోపాల్, రామాంజనేయులు, వై.ఎల్లయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 30, ఏప్రిల్ 2023

ట్రాఫిక్ సమస్య పై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - గూడూరు :నగర పంచాయతీలో దుకాణాలు రహదారిపై అడ్డుగా ఏర్పాటు చేసుకొని ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నట్లుగా ఫిర్యాదులు రావడంతో వాటిని పరిశీలించినట్లుగా గూడూరు నగర పంచాయతీ కమిషనర్ ప్రసాద్ గౌడ్ తెలిపారు శనివారం ఆయన పట్టణంలోని పలు రహదారుల్లో అడ్డుగా ఉన్న దుకాణాలను పరిశీలించారు వాటిని రహదారికి అడ్డుకాకుండగా ఏర్పాటు చేసుకోవాలంటూ వారిని ఆదేశించారు అధికారుల ఆదేశాలను పాటించకపోతే తోపుడుబండ్లను దుకాణాలను పూర్తిగా తొలగించాల్సి ఉంటుందని హెచ్చరించారు కార్యక్రమంలో నగర పంచాయతీ ఏఈ ,టౌన్ ప్లానింగ్ అధికారి సిబ్బంది పాల్గొన్నారు.

వేలాలకు గుత్తేదారులు గైర్హాజరు

కురు నగర పంచాయతీ పరిధిలోని పెద్ద మాంసం కమేల పెద్ద మాంసం దుకాణాలకు సంబంధించి నగర పంచాయతీ అధికారులు 3 సార్లు వేలాలను నిర్వహించినప్పటికీ గుత్తేదారులు హాజరు కాకపోవడంతో చివరిసారిగా శనివారం రోజున కమిషనర్ ప్రసాద్ గౌడ్, చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు నేతృత్వంలో వేలాలను నిర్వహించారు. అయినప్పటికీ ఒక్కరు కూడా గుత్తేదారులు హాజరు కాకపోవడంతో కార్యాలయ సిబ్బంది ద్వారానే పెద్ద మాంసపు దుకాణాల వద్ద పన్ను వసూలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్టుగా కమీషనర్ ప్రసాద్ గౌడ్ తెలిపారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కరానికి కృషి

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : న్యాయవాదుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్ల కర్నూలు జిల్లా యూనిట్ 9వ సదస్సు స్థానిక జయశ్రీ హెూటల్లో నిర్వహించారు.ఐఏఎల్ నేషనల్ జనరల్ సెక్రటరీ చలసాని అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయబద్ధమైన,చట్టబద్ధమైన పాలన సాగడం లేదని, ఈ ప్రభుత్వం లో పౌరుల హక్కుల ఉల్లంఘన జరుగుతుందన్నారు.ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ట్రాఫిక్ సమస్య నెపంతో రోడ్డు సైడ్ చిరువ్యాపారుతో పోలీసులు మామూళ్లు వసూళ్ళు చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని, చిరువ్యాపారులకు అనువైన సౌకర్యం కల్పించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఐఏఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు రంగనాథ్,జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ నాగభూషణం నాయుడు,జిల్లా కమిటీ సభ్యులు రవికాంత్ ప్రసాద్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల శేఖర్,పి.దస్తగిరి,బార్ కౌన్సిల్ సభ్యులు రవి గువేరా, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఐఏఎల్ నూతన కమిటీ ఎన్నిక : గౌరవాధ్యక్షులు ఇస్కాల శ్రీనివాసులు , అధ్యక్షులుగా ఎన్ కృష్ణయ్య ,కార్యనిర్వాహక అధ్యక్షులు డి శ్రీనివాసులు , ప్రధాన కార్యదర్శిగా బి ఎస్ రవికాంత్ ,ప్రసాద్,,ట్రెజరర్ గా పి. దస్తగిరి, ఉపాధ్యక్షులుగా తులసి ,ఈశ్వరమ్మ ,శివరామకృష్ణ , కే శివశంకర్ ,షేక్ షఫీ , సహాయ కార్యదర్శిలు బి సురేంద్ర కుమార్ , రవి మోహన్ ,,ఏసేపు, జి .సుమన రాణి , సి జాస్మిన్ , ఈసీ మెంబర్స్ 13 మంది భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే. రంగనాథ్ ,భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ కమిటీని ప్రకటించారు ,నూతన కమిటి ఎన్నిక పట్ల న్యాయవాదులు కే రామాంజనేయులు, ఏ శేఖర్, బి చంద్రుడు, రామాంజనేయులు యాదవ్, చంద్రశేఖర్ ,ఏ మాదన్న, ఎం సుబ్బయ్య ,జి శ్రీనివాసులు హర్ష వ్యక్తం తెలిపారు.

సంగీత సప్త స్వరాలను అలకించండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఈనెల 30న పట్టణంలోని రెడ్డి కళ్యాణ మండప హాల్ మైదానంలో ఆదోని ఘంటసాల సప్త స్వరాల కళా సమితి ఆధ్వర్యంలో ఆరవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమ అధ్యక్ష,కార్యదర్శులు నీలకంతప్ప,ఎండి బసవరాజు స్వామి,గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఘంటసాల సంగీత విభావరి ప్రముఖ గాయకులు హైదరాబాద్ సర్వ సామ్రాట్ డాక్టర్ టి శరత్చంద్ర వారి బృందంతో ఘంటసాల సంగీత విభావరి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. సాయంత్రం గం,,5బీ30 జరుగు కార్యక్రమానికి పట్టణ,మండల ప్రజలు, కళాకారులు, కళాభిమానులు,కళా పోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సప్త స్వరాల సంగీత వైద్యాలలో అలకించి జయప్రదం చేయాలని కోరారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని వందవాగాలి కన్నడ ఎంపీ యూపీ పాఠశాలలో శనివారం పేరెంట్స్ కమిటీ చైర్మన్ భీములింగప్ప ఆధ్వర్యంలో సమావేశం జరిగింది .విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను ప్రధానోపాధ్యాయుడు ముత్తన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ ముత్తన్న మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన టీచర్స్ కు ధన్యవాదములు తెలిపారు. ఉపాధ్యాయులు శేషాద్రి,సుధాకర్, శరణప్ప, శేఖరప్ప, తేజప్ప, ఈరన్న,శిరీష, మరియు పేరెంట్స్ కమిటీ చైర్మన్ భీమలింగ మరియు పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప గౌడ్ వర్ధంతి

విశాలాంధ్ర - ఆదోని టౌన్: కామ్రేడ్ అయ్యప్ప గౌడ్ రెండవ వర్ధంతి శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ,మండల కార్యదర్శులు ఎస్.సుదర్శన్, బసాపురం గోపాల్ నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.అజయ్ బాబు మాట్లాడుతూ 70వ దశకంలో సిపిఐ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులైన కామ్రేడ్ అయ్యప్ప గౌడ్ అప్పటి సిపిఐ కార్యదర్శి ఓ.బాలనాగన్న ఆధ్వర్యంలో సిపిఐ సభ్యత్వం తీసుకుని మొదటగా తన సొంత గ్రామమైన దొడ్డనగేరి సిపిఐ కార్యదర్శిగా ఎన్నికై గ్రామంలో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన తీరు అభినందనీయమన్నారు. ప్రజా సమస్యలపై అధికారులతో పోరాడి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించారన్నారు. అంచలంచలుగా ఎదుగుతూ పట్టణ, జిల్లా స్థాయి నాయకునిగా ఎన్నికై సెకండ్ వేవ్ కరోనాకాలంలో అనారోగ్యంతో బాధపడి మరణించడం బాధాకరమన్నారు. ఆయన లేని లోటు పార్టీకి నేటికీ తీరనిదిగానే మిగిలిందని విచారం వ్యక్తం చేశారు. అయ్యప్ప గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ పార్టీ ప్రజా సంఘాల నాయకులు ఓ.బి.నాగరాజు, వెంకన్న, కల్లుబావిరాజు, షేక్షావలి, రమేష్ కుమార్, అంజిత్ గౌడ్, సాబీర్ భాష, నాగరాజు, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

రుణాల మంజూరులో బాధ్యతగా వ్యవహరించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ది దారులకు రుణాల మంజూరు లో బ్యాంకర్లు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన బ్యాంకర్లకు సూచించారు.శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక జిల్లా కన్సల్టేటివ్ కమిటీ (డీసీసీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం,రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో నిర్దేశించిన తీర్మానాల మేరకే ప్రభుత్వ పథకాలకు రుణాలు మంజూరు చేయాలని కోరడం జరుగుతుందని, వాటిని బ్యాంకర్లు తిరస్కరించే పరిస్థితి ఉండకూడదని కలెక్టర్ పేర్కొన్నారు..ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడంలో మాకెంత బాధ్యత ఉందో మీకు కూడా అంతే బాధ్యత ఉందని కలెక్టర్ బ్యాంకర్ల నుద్దేశించి పేర్కొన్నారు. ఎల్డిఎం వెంకట నారాయణ, నాబార్డు డిడిఎం సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు : నగరంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఎస్సీ నెంబర్ 2 జూనియర్ కళాశాల హాస్టల్ ను కొనసాగించాలని ఏఐఎస్ఎఫ్ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో బిర్లా గేట్లోని ఎస్సీ సంక్షేమ భవనం ముందు శనివారం ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి .సోమన్న ,నగర కార్యదర్శిమునిస్వామి మాట్లాడుతూ ఎస్సీ నెంబర్టు హాస్టల్ గత ఆరు సంవత్సరాలుగా కర్నూల్ నగరంలో రైల్వే స్టేషన్ సమీపంలో జూనియర్ హాస్టల్ గా ఉందని ఇప్పుడు అక్కడున్నటువంటి హాస్టల్ వార్డెన్ సరిగా పట్టించుకోకపోగా విద్యార్థులను కూడా తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం దారుణమని అదే విధంగా ఆ హాస్టల్ నుంచి ఇప్పటికే సుదూరమైన కూడా బీకాంప్ లోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు విద్యార్థులు చార్జీలు పెట్టుకొని మరీ వస్తూ ఉన్నారన్నారు. హాస్టల్ని ఖాళీ చేపించి కళాశాలలకు ఇంకా దూరమయ్యే చోటు కొత్త బస్టాండ్ దగ్గర మార్కెట్ సమీపంలో ఉన్న ఎలాంటి మౌలిక వసతులు లేని ఒక భవనంలో విద్యార్థులని ఉంచడానికి ప్రయత్నం చేయడం దారుణమన్నారు. సంక్షేమ శాఖ అధికారి రాకపోవడంతో ధర్నా అనంతరం ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి తలుపులకు వినతి పత్రం అందజేసి వారు నిరసన వ్యక్తం చేశారు ఈ ధర్నా కార్యక్రమంలో దస్తగిరి .లింగమూర్తి. చరణ్ .శశి .రాకేష్. ఉదయ్. నాగేష్ మహేష్ భాస్కర్ అదేవిధంగా హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

విశాలాంధ్ర - గూడూరు : విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని గూడూరు మండల తహసిల్దార్ ఆంజనేయులు సిబ్బందిని హెచ్చరించారు.శనివారం గూడూరు మండలం పెంచికలపాడు గ్రామంలోని సచివాలయాన్ని తహసిల్దార్ ఆంజనేయులు ఆకస్మికంగా తనికి చేశారు. తాసిల్దార్ సచివాలయం కార్యాలయానికి చేరుకునేసరికి కార్యాలయంలో సిబ్బంది లేకపోవడంతో ఆయన సిబ్బంది వచ్చేవరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం 10 గంటల సమయం దాటిన సిబ్బంది విధులకు ఆలస్యంగా ఒక్కొక్కరు రావడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయానికి సిబ్బంది 10 గంటల్లోగా హాజరు కావలసి ఉండగా ఆలస్యం ఎందుకయింది అంటూ వారిని ప్రశ్నించారు. అనంతరం సంక్షేమ పథకాల అమలుపై సచివాలయం పరిధిలో చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు.కే. నాగలాపురంలో హౌసింగ్ డే కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ గూడూరు మండలంలోని కే. నాగలాపురం గ్రామంలో హౌసింగ్ డే ను పురస్కరించుకుని తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో మాధవి లత, హౌసింగ్ ఏఈ జమ్మన్న, వర్కి ఇన్స్పెక్టర్లు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ సిబ్బంది గృహ లబ్ధిదారులతో సమావేశం అయ్యారు. ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలంటూ లబ్ధిదారులకు సూచనలు ఇచ్చారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలంటూ లబ్ధిదారులను సూచించారు.

కొళాయి కనెక్షన్ తొలగింపు

విశాలాంధ్ర- ఆదోని : పంచాయతీలో మున్సిపల్ కొళాయి కనెక్షన్‌కి భారీ మొత్తంలో చేతివాటం అనే శీర్షికతో విశాలాంధ్రలో ప్రచురితమైన వార్తకు స్పందించిన అధికారులు కొళాయి కనెక్షన్‌ను శనివారం గుట్టుచప్పుడు కాకుండ తొలగించారు. అక్రమంగా ఇచ్చిన కొళాయి కనెక్షన్‌పై మున్సిపల్ ప్రధాన అధికారి గుట్టుచప్పుడు కాకుండ కొళాయి కనెక్షన్‌ను తొలగించాలని కింది స్థాయి అధికారులకు హుకుం జారీ చేసినట్లు తెలిసింది. మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై ప్రశ్నిస్తే తప్పా అధికారుల్లో చలనం వచ్చేలా లేదనేదానికి ఈ సంఘటనే నిదర్శనమని చెప్పవచ్చు. అక్రమ కొళాయి కనెక్షన్‌పై కార్యాలయంలో ప్రధాన అధికారులు ఒకరిపై ఒకరు మాకు సంబంధం లేదంటూ చేతులు దులుపుకున్నారు. కొళాయి కనెక్షన్ తాత్కాలికంగా తొలగించారని, మరల రాత్రికే రాత్రి కనెక్షన్ ఇచ్చే అవకాశాలు వున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. కార్యాలయంలో ఇలాంటి అవినీతి పనులు గుట్టు చప్పుడు కాకుండ ఏ స్థాయిలో జరుగుతున్నాయో ప్రజలు అనుమానించక తప్పదు. రెవెన్యూ సెక్షన్, శానిటేషన్ సెక్షన్, టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లలో పని కావాలంటే చేతులు తడపక తప్పడం లేదనే ఆరోపణలు కోకోల్లలు అని చెప్పవచ్చు. మున్సిపాలిటీ చట్టాలను తుంగలో తొక్కుతూ తాము ఏమి చేసినా జరుగుతుందిలే అనే ఏకాధిపత్యం చలాయిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్‌తో పాటు మున్సిపల్ ఉన్నతాధికారులు, అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆదోని మున్సిపల్ కార్యాలయంపై ప్రత్యేక నిఘా వుంచాల్సిన అవసరం ఎంతైనా వుందని ప్రజలు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు చర్చించుకుంటున్నారు.

ప్రజా వ్యతిరేక పాలనను అంతమొందించాలి

విశాలాంధ్ర - కోడుమూరు: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశ ధోరణిలో ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కార్పొరేట్ శక్తులకు అప్పనంగా లక్షల కోట్లు అప్పజెప్పి ఊడిగం చేస్తున్నాయని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య అన్నారు.సిపిఐ,సిపిఎం తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుండి ప్రచార భేరి యాత్ర ప్రారంభమై 30వ తేదీన ముగుస్తున్న నేపథ్యంలో పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించారు.సీపీఐ నాయకులు రాజు,సిపిఎం నాయకులు గఫర్ మియాల అధ్యక్షతన జరిగిన సభకు జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కేవీ నారాయణ, సిపిఎం రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభను ఉద్దేశించి సిపిఐ నాయకులు గిడ్డయ్య మాట్లాడుతూ 98% పేద ప్రజలను పక్కనపెట్టి రెండు శాతం కార్పొరేట్లకు లక్షల కోట్లు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వల్ల రాజ్యాంగానికి ముప్పు ఏర్పడి ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని,కులాలు మతాల మధ్యన చిచ్చుపెట్టి మతతత్వాన్ని ప్రేరేపించే నరేంద్ర మోడీ ప్రభుత్వం వల్ల లౌకికవాదాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత మనకు ఏర్పడిందన్నారు. ఆత్మ నిర్భయ పేరుతో బిజెపి ప్రభుత్వం ప్రచారం చేస్తుందే తప్ప, నిత్యావసరకుల ధరలు తగ్గించడంలో మాత్రం పూర్తిగా విఫలమైందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీలు ప్రచార భేరి కార్యక్రమం పేరుతో ప్రజలను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకుంటుందన్నారు.ప్రచార భేరిలో భాగంగా మోడీ ప్రభుత్వ రాజ్యాంగాన్ని,లౌకికవాదాన్ని ప్రజలకు తెలియజేస్తూ బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల దృష్టికి తీసుకెళుతున్నామని పేర్కొన్నారు. . కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రాజెక్టులు,పరిశ్రమలు రావాలని,వీటన్నిటిని సాధించుకునేందుకు ప్రజలు వామపక్ష పార్టీలతో భాగస్వామ్యం కావాలని కోరారు.సిపిఐ నాయకులు రాముడు,ఆటో మధు,చిన్న రాముడు,సిపిఎం నాయకులు కామారెడ్డి రాజు,వీరన్న, లక్ష్మన్న,వెంకటేశ్వర్లు,సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణగిరి : ప్రజావ్యతిరేక పాలనను అంతమొందించి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే ప్రధాన లక్ష్యమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ నబిరసూల్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో ప్రచార బేరి కార్యక్రమాన్ని సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నరేంద్ర మోడీని గద్దె దించి దేశాన్ని కాపాడాలని నినాదాలు ఇచ్చారు. సిపిఐ మండల కార్యదర్శి ఖలీల్ భాష, నాయకులు వెంకటరాముడు, దస్తగిరి, పరమేశ్వర్ రెడ్డి, క్రిష్ణగిరి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద : మండలంలో సిపిఐ ఆధ్వర్యంలో శనివారం పెద్దహ్యాట ఎల్లార్తి హళ్లి చిన్నహ్యాట గ్రామాలలో సిపిఐ రాజకీయ ప్రచార బేరి కార్యక్రమం ప్రచారం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు పెద్దహ్యాట మారెప్ప రంగన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ మాట్లాడుతూ వీధి వీధినా ఇల్లు తిరుగుతూ ప్రజలకు కరపత్రాలను పంచుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేశారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి సలాం సబ్ రైతు సంఘం నాయకుడు మౌలాసాబ్ సిపిఐ పార్టీ కార్యకర్తలు ఇనహిత్ వెంకన్న నూరుల్లా భాష మస్తాన్ అశోక్ యూసుఫ్ పాల్గొన్నారు.

పెద్దకడబూరు :మోడీ ప్రభుత్వం ప్రజలను ముంచే ప్రభుత్వం అని సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, సీపీఎం జిల్లా కార్య వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్ విమర్శించారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడబూరు లోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో సీపీఐ, సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం మండల కార్యదర్శి లక్ష్మణ్, ఏఐకెఎస్ తాలూకా కార్యదర్శి ఆంజనేయ, డివైఎఫ్ఐ నాయకులు దేవదాసు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హనుమంతు, సిఐటియు మండల కార్యదర్శి ఈరన్న, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, నాయకులు తిక్కన్న, డోలు హనుమంతు, వీరేష్, నాగరాజు, గిడ్డయ్య, గోపాల్, వీరాంజనేయులు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ రాష్ట్రంలో అభివృద్ధిని విస్మరించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్ ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటిశెట్టి , వీరశేకర్ లు అన్నారు. శనివారం సిపిఐ ,సిపిఎం ప్రచార భేరి దేవనకొండ కు చెరుకొంది. స్థానిక మెయిన్ స్కూల్ సర్కిల్ నందు ప్రచార బేరి సమావేశం నిర్వహించారు.సిపిఐ మండల కార్యదర్శి నర్సారావ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు నేట్టేకల్ భాస్కర్,యూసుప్ ,తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలం

విశాలాంధ్ర - సి.బెళగల్ : వివిధ నేరాల్లో అలాగే అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడిన కేసుల్లో సీజు చేసిన మొత్తం 14 వాహనాలకు కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం అనగా నేడే సిబెళగల్ పోలీస్ స్టేషన్లో వాహనాల వేలం వేయనున్నట్లు సి.బెళగల్ ఎస్సై పీరయ్య తెలిపారు. ఏప్రిల్ 30వ తేదీ అనగా ఆదివారం సి.బెళగల్ పోలీస్ స్టేషన్ లోని వాహనాలను ఉదయం 10 గంటలకు కర్నూలు డి.ఎస్.పి కెవి మహేష్ ఆధ్వర్యంలో ఆయా పోలీస్ అధికారుల సమక్షంలో వాహనాలకు వేలం ప్రారంభమవుతుందని ఎస్ఐ పీరయ్య తెలిపారు.

రైతులు పేరు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - వెల్దుర్తి : అర్హులైన రైతులు మే మూడవ తారీకు లోపు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా అన్నారు శనివారం మండల పరిధిలోని రత్నపల్లి నర్సాపురం లక్ష్మీనగరం గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలను సందర్శించి రికార్డులను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఈ నామ భూములు దేవాదాయ భూములు అగ్రిమెంట్లు భూములు అడవి భూములు ద్వారా పంట సాగు చేస్తున్నట్లయితే అటువంటి రైతులు కు కూడా రైతు భరోసా పథకానికి నమోదు చేసుకొనుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.

పరిశుభ్రతతోనే గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర - చిప్పగిరి : గ్రామ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పటి గ్రామాల అభివృద్ధి చెందుతాయని చిప్పగిరి గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు అన్నారు. శనివారం మండల కేంద్రమైన చిప్పగిరి లోనే ప్రధాన రహదారి నందు డ్రైనేజీ కాలువకు ఇరువైపులా పెరిగిన కంపచెట్ల తొలగిస్తూ డ్రైనేజీ కాలువను గ్రామ పారిశుద్ధ్య కార్మికుల చేత శుభ్రం సేవించడం జరిగిందని గ్రామ సర్పంచ్ గోవిందరాజులు తెలిపారు. గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా గ్రామ వాలంటీర్లు అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వ పథకాలను అందించాలన్నారు.

జిల్లా అధ్యక్షుడి ఎంపిక పట్ల హర్షం

విశాలాంధ్ర - పత్తికొండ: ఐ ఏ ఎల్ ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులుగా పత్తికొండ కు చెందిన ఎన్.కృష్ణయ్య ఎంపిక పట్ల సిపిఐ సీనియర్ నాయకులు పి.భీమ లింగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నబి రసూల్, మద్దిలేటి శెట్టి, గురుదాస్, ఏఐటియుసి తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య లు హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఐఏఎల్ జిల్లా అధ్యక్షులు గా ఎంపికైన కృష్ణయ్యను సిపిఐ నాయకులు పూలమాల లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ ఎన్.కృష్ణయ్య ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శిగా, పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేస్తున్నారని, నేడు ఐ ఏ ఎల్ ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులుగా ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం అన్నారు. న్యాయవాది సురేంద్ర కుమార్ జిల్లా ఉపాధ్యక్షులుగా, నరసారావు జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎంపిక అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సిపిఐ నాయకులు వెంకటరామిరెడ్డి, మాదన్న, రాజప్ప, నరసింహులు, మస్తాన్, నాగిరెడ్డి, ఉరుకుంద పాల్గొన్నారు.

జేఈఈ ఫలితాలలో నారాయణ హవా

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: జేఈఈ మెయిన్ పరీక్ష ఫలితాలలో కర్నూల్ నారాయణ మరోమారు హవా కొనసాగించింది. కె విజయ తేజస్విని 99.52 పర్ సన్ టైల్ తో ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంక్ 5709, కేటగిరి నందు 1160 ర్యాంకు, జె. పవన్ కుమార్ రెడ్డి 99.39 పర్ సన్ టైల్ తో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరి ర్యాంకు 7202, కేటగిరి నందు 953, షేక్ షారుక్ 99.27 పర్ సన్ టైల్ తో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరి ర్యాంక్ 8584, జనరల్ కేటగిరి నందు 1171, కే సుధీర్ కుమార్ 99.25 పర్ సన్ టైల్ తో ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరి ర్యాంకు 8851, జనరల్ కేటగిరి నందు 1923, ఏ అనుగ్న 99.21 పర్ సన్ టైల్ తో ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరి ర్యాంకు 9288, జనరల్ కేటగిరి నందు 1276, ఇ.హారిణి 99.20 పర్ సన్ టైల్ తో ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరి ర్యాంకు 9422, జనరల్ కేటగిరి నందు 2061, రిసీందర్ సింగ్ 99.09 పర్ సన్ టైల్ తో ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరి ర్యాంకు 10703, సాయి శ్రేష్ట 99.00 పర్ సన్ టైల్ తో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరి ర్యాంకు 11678, అబూబకర్ సిద్దిక్ 98.79 పర్ సన్ టైల్ తో ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరి ర్యాంకు 14233, జనరల్ కేటగిరి నందు 2063, మనోజ్ కుమార్ 98.46పర్ సన్ టైల్ తో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరి ర్యాంకు 17957, జనరల్ కేటగిరి నందు 4378, వెంకట సాయి శ్రీ సాహితి 98.41పర్ సన్ టైల్ తో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరి ర్యాంకు 18504, కేటగిరి నందు 2717 ర్యాంకులు సాధించారు. అలాగే ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకులో 10,000 లోపు 6గురు,20,000లోపు 11 మంది,30,000 లోపు17గురు,40,000 లోపు 24మంది,50,000 లోపు 28మంది,60,000లోపు 33 మంది ర్యాంకులు సాధించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కర్నూల్ నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్ పి. లింగేశ్వర్ రెడ్డి అభినందించారు. కళాశాల కోర్ డీన్ లు విశ్వనాథరెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్స్ వేణుగోపాల్ రెడ్డి, విజయమోహన్, సుజాత, సాంబశివరెడ్డి, సుధాకర్ రెడ్డి, సూర్య కుమారి, జయరాం రెడ్డి పాల్గొన్నారు.

మే డేను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -కర్నూలు : జిల్లా వ్యాప్తంగా మేడేని జయప్రదం చేయాలని వాడవాడల జెండాలను ఎగరవేయలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప కార్మికుసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం నగరంలో స్థానిక అశోక్ నగర్ స్టాండ్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప, సీనియర్ మనోహర్ మాణిక్యం ,నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ ,నగర అధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు.8 గంటల పని దినాల కోసం చికాగో నగరంలో ఉవ్వెత్తున సాగిన ఉద్యమ ఫలితంగా ఉద్భవించినది మే దినోత్సవం అన్నారు. ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ గణేష్ నగర అధ్యక్షులు రాము నాయకులు నాగరాజు శీను రమేష్ పాల్గొన్నారు.

పత్తికొండ : మేడేను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎస్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే విధంగా 44 కార్మిక చట్టాలను కేవలం నాలుగు కోడ్ లుగా కుదించేందుకు పూనుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మే 1న పత్తికొండలో తలపెట్టిన కార్మిక గర్జనకు అధిక సంఖ్యలో కార్మికులు హాజరై మేడే ను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కారన్న, ఏఐటియుసి తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు నెట్టి కంటయ్య, రంగన్న, నాయకులు మాదన్న ,రాజప్ప, ఉచ్చన్న పాల్గొన్నారు.

కోడుమూరు : 137వ మేడే దినోత్సవాన్ని సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు,కార్మికులు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి కృష్ణ, మండల కార్యదర్శి బి రాజులుపిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో హమాలీ ప్రెసిడెంట్ బజారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. హమాలీ వర్కర్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ సుంకన్న కార్యదర్శి బాలు,మాజీ వైస్ ప్రెసిడెంట్ సవారి రాముడు,హమాలీ కార్మికులు ఏడుకొండలు, ఆదన్న,చిన్నబజారి,కృష్ణ,మణి,నాగరాజు పాల్గొన్నారు

కర్నూలు : మేడేను జయప్రదం చేయాలని ఏపీ బిల్డింగ్ వర్కర్ యూనియన్ నాయకులు కోరారు. శనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో ఏపీ భవననిర్మాణ కార్మికసంఘం ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి,నగర కార్యదర్శి డీ. సీ.రైహిమన్, డీ.నల్లన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ 138 మే డే ను జయప్రదం చేయాలని బిల్డింగ్ వర్బ్ యూనియన్ కార్మికులకు పిలుపునిచ్చారు రాజా రమేష్ బాబు,శ్రీరాములు,రేణుక, క్రిష్ణ, ఈరియా, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన నగరం

ఎమ్మిగనూరు: పట్టణంలోని సోమప్ప సర్కిల్ నందు సీపీఐ,ఏఐటీయూసీఆధ్వర్యములోఎర్రజెండా తోరణాలు తో అలంకరించారు. 1వతేదీన జరిగే మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ ఎమ్మిగనూరు పట్టణ కార్యదర్శి జి.రంగన్న,ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి బాలరాజు ఆధ్వర్యములో సన్నాహాలు చేస్తున్నారు .అలాగే 1న సాయంకాలం ర్యాలీ,బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. చిన్నన్న, సత్యన్న,సీపీఐ నాయకులు పాల్గొన్నారు.